# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం 13 సెప్టెంబర్ 2025


## పిడుగు పాటుకు గొర్రెలు మృతి



**మహాదేవపూర్, సెప్టెంబర్ 12,(నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని పెద్దంపేట శివారు గోదావరి సమీపంలో గురువారం రాత్రి గొర్రెల మంద పై పిడుగు పడి వంద గొర్రెలు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.గొర్రె కాపర్లు తెలిపిన వివరాల ప్రకారం మేత కోసం అంబట్ పల్లి గ్రామానికి చెందిన కాట్రేవుల సమ్మయ్య. గొర్రెలు కాట్రేవుల అది. కాట్రేవుల కత్తెరసాల. మల్లేష్ పున్నమి చంద్రుడు మేత కోసం పెద్దంపేట శివారులో వెళ్లి అక్కడే సమీపంలోకి గోదావరి వద్ద గొర్రెల మంద పడుకొపెట్టి చుట్టూ జాలి వేసి భోజనం కోసం అంబట్ పల్లి లోని వారి ఇంటికి రాగా భోజనం అనంతరం వెళ్లి చూసేసరికి గొర్రెలు భారీ వర్షానికి పిడుగుపాటుకు చనిపోయినట్టు వారి తెలిపారు. తమ వృత్తి గొర్రె కాపర్లమని మొత్తం గొర్లు చనిపోవడంతో వీధిన పడ్డామని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. పిడుగు పాటుకు మృత్యువాత పడిన సంఘటన స్థలానికి జిల్లా పశువైద్యాధికారి కుమారస్వామి మండల అధికారి బి రాజబాబు తాసిల్దార్ రామారావు సందర్శించి అక్కడే పంచనామా నిర్వహించి జెసిబి ద్వారా గోతి తీసి ఖననం చేశారు. సుమారు పిడుగుపాటుకు 10 లక్షల వరకు నష్టం జరిగినట్టు గొర్రె కాపర్లు తెలిపారు. తమకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని స్థానిక తహసీల్దార్ రామారావు కోరారు. పరిహారం కోసం ప్రభుత్వానికి నివేదిక పంపిస్తున్నామని తహసీల్దార్ రామారావు తెలిపారు.

## నల్లబెల్లిలో బొడ్డెమ్మ పండుగ ఘనంగా ప్రారంభం



**నల్లబెల్లి, సెప్టెంబర్ 12 (నినాదం):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ రోడ్‌లో హరిత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సంప్రదాయ పండుగ బొడ్డెమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మహిళలు కోలాట బృందాలతో పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బొడ్డెమ్మ పండుగలో భాగంగా మొదటి రోజు గౌరమ్మ ప్రతిష్ఠ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, సంఘ సభ్యులు మాట్లాడుతూ బొడ్డెమ్మ పండుగ ప్రత్యేకతను వివరించారు. ఈ ఏడాది అన్ని పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని దేవిని ప్రార్థించారు.

## తెలంగాణ రాష్ట్ర పీఆర్టియూ ప్రధాన కార్యదర్శిగా సుంకరి బిక్షం గౌడ్



**మునుగోడు సెప్టెంబర్ 12 (నినాదం)** మునుగోడు మండల కేంద్రంలోని, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న. సుంకరి బిక్షం గౌడ్ తెలంగాణ రాష్ట్ర పిఆర్టియూ ప్రధాన కార్యదర్శిగా, ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిక్షం గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి, ఈ ఎన్నికకు సహకరించిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, పలువురు ఉపాధ్యాయులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## వాటర్ బాటిల్స్ పండ్లు పంపిణీ చేసిన మహ్మద్ షాబుద్దీన్



**సిద్దిపేట నినాదం :** శుక్రవారం మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా సిద్దిపేట పట్టణంలో ర్యాలీలో పాల్గొన్న వారికి వాటర్ బాటిల్స్ పండ్లు పంపిణీ చేశారు మమ్మద్ షాబుద్దీన్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖలీముద్దీన్ మార్కా సతీష్ కుమార్ బొమ్మల యాదగిరి గంప మహేందర్ అనిల్ నేత ముద్దం లక్ష్మి మాజీ కౌన్సిలర్ చాంద్ పాషా ఎండి హర్షద్ మెరుగు రాజుసాయి కృష్ణ సురేష్ నరేష్ ఎండి మజీద్ ఎండి అహ్మద్ ఎండి జానీ యూనిస్ బబ్లు. తదితరులు పాల్గొన్నారు

## శివన్నగూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పునరావాస కాలనీ పనులను త్వరగా పూర్తి చేయాలి



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 12 (నినాదం )** శివన్న గూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన నర్సిరెడ్డిగూడెం పునరావాస కాలనీలో పనులు నాణ్యతతో చేపట్టాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ చెప్పారు. అంతేకాక నిర్దేశించిన సమయంలో గా పనులు పూర్తి చేయాలన్నారు.శుక్రవారం అయన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి చింతపల్లిలో ఏర్పాటు చేస్తున్న నర్సిరెడ్డి గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో 11 కోట్ల 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సైడ్ డ్రైన్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ నర్సిరెడ్డి గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీ ని ఎన్నో ప్రయాసలకోర్చి ఏర్పాటు చేస్తున్నామని, కాలనీలో అన్ని సౌకర్యాలను సకాలంలో కల్పించాలని, ముఖ్యంగా ట్రాన్స్కో అధికారులతో ఇదివరకే 69 లక్షల రూపాయలు డిపాజిట్ చేసినందున పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. అలాగే మిషన్ భగీరథ పనులకు సంబంధించి అంచనాలను త్వరగా పూర్తిచేసి పనులను ప్రారంభించాలని చెప్పారు.కాగా శివన్నగూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద ముంపు గ్రామాలలో నర్సిరెడ్డిగూడెం, చర్లగూడెం, వెంకపల్లి, వెంకపల్లి తండాలు ఉన్నాయి. సుమారు 289 మంది నిర్వాసితులకు ఫ్లాట్లతో పాటు, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసి ఇవ్వాల్సి ఉంది. ఇందులో భాగంగా చింతపల్లి వద్ద 154 సర్వే నెంబర్ లో సుమారు 28.22 ఎకరాల్లో పునరావా సకాలనీని నిర్మించడం జరుగుతున్నది. ఇందులో భాగంగా ముందుగా 257 మందికి మొదటి విడతన ప్లాట్లు కేటాయించగా, మరో 37 మందికిప్లాట్లు కేటాయించాల్సి ఉంది. పునరావాస పనులలో భాగంగా విద్యుత్తు ,తాగునీరు, ట్యాంకుల నిర్మాణం, హెల్త్ సెంటర్లు, కమ్యూనిటీ సెంటర్లు, బోర్ వేల్స్ ఏర్పాటు, ఇరిగేషన్ శాఖ ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సైడ్ డ్రైన్ల నిర్మాణం, అంతర్గత రహదారులు, అంగన్వాడి కేంద్రం,చౌక ధర దుకాణాల షాపులు, సిసి రోడ్ల నిర్మాణం వంటివి చేపట్టనున్నారు. మొదటి విడతన అంతర్గత రహదారులు, సైడ్ డ్రైన్లు,సిసి రోడ్ల నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే, కలెక్టర్లు శంకుస్థాపన చేయడం జరిగింది.

# ఘనంగా కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి



**మునుగోడు సెప్టెంబర్ 12 (నినాదం)**సిపిఎం పార్టీ అఖిలభారత నాయకులు మాజీ.జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా, మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండల పరిధిలోని చౌరస్తా లో వారి చిత్రపటానికి సిపిఎం సిఐటియు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా, సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ, తెలుగు అరుణ తార. జాతీయ రాజకీయాల్లో అరుదైన నాయకుడు బహుభాషా కోవిదుడు, కామ్రేడ్ సీతారాం ఏచూరి 1952 ఆగస్టు 12న చెన్నైలో జన్మించారు. 22 సంవత్సరాల వయసులోనే. విద్యార్థినేతగా పోరాటాలు చేసి రాజకీయ నేతగా ఎదిగారని అన్నారు. మార్క్సిజం లేని నిజం సిద్ధాంతాలు నమ్మిన మహానేత సీతారాం ఏచూరి అని తెలియజేశారు. ఢిల్లీ జవహర్లాల్ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించారు. 1978లో ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడిగా, కార్యదర్శిగా ఎన్నికై 1992లో పార్టీ పోలిట బ్యూరోగా, 2015లో విశాఖపట్నంలో జరిగిన జాతీయ మహాసభల్లో సిపిఎం పార్టీ 5వ ప్రధాన కార్యదర్శిగా, ఎన్నికైనారు. రాజ్యసభ సభ్యునిగా, అంచలంచలు ఎదిగిన మహా నేత కామ్రేడ్ సీతారాం ఏచూరి అని అన్నారు. వామపక్ష ఉద్యమ నేతగా, ఆర్థికవేతగా సిద్ధాంత నేతగా ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసిన మహా నాయకుడని, నమ్మిన సిద్ధాంత కోసం చివరి వరకు పోరాటం చేసిన నాయకుడని, సిపిఎం పార్టీ దిశ నిర్దేశించిన వ్యక్తిని దేశ చరిత్రలో అణువుపాంధాన్ని వ్యతిరేకించిన వ్యక్తిని అట్లాగే ప్రతిపక్ష పార్టీలతో కలిసి మెలిసి ఉన్న వ్యక్తి ఏచూరి అని అన్నారు. చిన్నతనము నుండి కమ్యూనిజం నమ్మిన గొప్ప నాయకుడని సిద్ధాంతం కోసం నిరంతరం పరితపించిన ఒక గొప్ప వ్యక్తిని అట్లాగే. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జ్యోతి బస్ సుజిత్ సింగ్ వారసత్వాన్ని నమ్మిన, వారు నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన నాయకుడని అంత పెద్ద నాయకుడు ఒక సాధారణమైన జీవితాన్ని కొనసాగించారని, తెలిపారు. నిత్యం కార్మికుల కోసం, కష్టజీవుల కోసం, నిరంతరం పోరాటం చేసిన గొప్ప నాయకుడని వామపక్ష ఉద్యమానికి ఆయన లేని లోటు ఎన్నటికీ మరువలేనిదని,ప్రజా సంక్షేమం కోసం పరితపించే వారని, జాతీయ అంతర్జాతీయ రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషించిన అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి అతడు చివరి వరకు కమ్యూనిజం కామన్ మెయిన్ కు అందుబాటులో ఉంచిన నాయకుడు ఆ నాయకుడు లేని లోటు దేశ రాజకీయాలలో తీరని లోటు అని అన్నారు. పార్టీ నిర్మాణమే కాకుండా వివిధ పుస్తకాలను రచించిన కవి వివిధ కమ్యూనిస్టుసాహిత్యాన్ని రాసినటువంటి గొప్ప మేధావని అన్నారు. దేశ ప్రజల కోసం అహర్నిశలు పనిచేసిన ఏచూరి అస్తమించిన ఎర్ర సూర్యుడికి లాల్ సలాం, లాల్ సలాం రెడ్ సెల్యూట్ .. ఈ కార్యక్రమంలో, సిపిఎం మండల కమిటీ సభ్యులు నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య, సల్వోజ్ రామలింగ చారి, ఏరుకొండ రాఘవేంద్ర, ఆయిల్ కృష్ణయ్య, మందడి యాదగిరి రెడ్డి, సిఐటియు నాయకులు నక్క నరసింహ, రామావత్ రాజు నాయక్, మంజుల, ఎడ్ల రమణమ్మ, మాడుగుల శీను, ఊరు పక్క నరసింహ, వెంకటయ్య, ఐతపాక జంగయ్య ,జిల్లా అమృత, కలకొండ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మల్లేశ్వరమ్మకు ఘనంగా అంతిమ వీడ్కోలు



**మిర్యాలగూడ సెప్టెంబర్ 12 (నినాదం ) :** ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు దివంగత తిరునగరు గంగాధర్ సతీమణి, పట్టణ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ మాతృమూర్తి తిరునగరు మల్లీశ్వరమ్మ అంత్యక్రియలు శుక్రవారం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆమె అనారోగ్య సమస్యలతో ఈ నెల 10న మృతి చెందడంతో కుటుంబ సభ్యులు విదేశాల్లో ఉండటంతో శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేశారు. అంతకు ముందు ఆమె మృతదేహాన్ని సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆమె మృతదేహం పై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి ఆమె అంతిమ సంస్కారాల్లో పాల్గొని పాడె మోశారు. ఆమె చితికి భార్గవ్ నిప్పు అంటించి అంతిమ సంస్కారాలు నిర్వహించారు.మల్లేశ్వరమ్మ మృతి పట్ల పలువురు ప్రముఖులు, ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యాపార వేత్తలు సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్సీలు శంకర్ నాయక్,ఎం సి. కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు తిప్పన విజయసింహ రెడ్డి, రేపాల శ్రీనివాస్. రైస్ మిల్లర్లు కర్నాటి రమేష్, బండారు కుశలయ్య, గౌరు శ్రీనివాస్, రంగా రంజిత్, శ్రీధర్, సంతోష్ రెడ్డి, రాయపూడి జగన్ మోహన్ రావు, రేపాల అంతయ్య, రేపాల రమేష్, నాయకులు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్న భీమోజు నాగార్జున చారి,స్కైలాబ్ నాయక్, మగ్దుంపాషా, విష్ణు తదితరులున్నారు.

## బాల్యవివాహాలు చిన్నారుల భవిష్యత్తును నాశనం చేస్తాయి







**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 12 (నినాదం)** బాల్యవివాహాలు చిన్నారుల భవిష్యత్తును నాశనం చేస్తాయని ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ అన్నారు. రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో యాక్సిస్ టు జస్టిస్ ప్రోగ్రాంలో భాగంగా వనపర్తి జిల్లాలో చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ వరల్డ్ తరపున బాల్యవివాహాలను అంతం చేసేందుకు 12,13,14 తేదీల్లో గ్లోబల్ ఇంటర్ ఫెయిత్ వీకెండ్ నిర్వహించడం జరుగుతుందని చిన్నమ్మ థామస్ తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని మజీదుల్లో ముస్లింలచే బాల్య వివాహాలు చేయొద్దని ప్రతిజ్ఞ చేయించామని ఆమె చెప్పారు. 13న హిందూ మత పూజారుల దగ్గర దేవాలయాల్లో, 14న క్రైస్తవ మత పాస్టర్లు ఆధ్వర్యంలో చర్చిల్లో గ్లోబల్ ఇంటర్ పెయింట్ వీకెండ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆమె చెప్పారు. 100 కంటే ఎక్కువ దేశాల్లో హిందూ మందిరాలు, మజీదులు, చర్చి లాంటి పూజా ప్రదేశాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు పిల్లలకు ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద వైఫల్యాలను కలిగించే సమస్యగా మారిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి నెల దాదాపు పది లక్షల బాల్యవివాహాలు జరుగుతున్నాయని, బాల్య వివాహాల ద్వారా బాలికలు విద్యను కోల్పోతున్నారని, వారు చదువు హక్కులు తెలుసుకొనే సామర్థ్యం తగ్గిపోతుందని ఆమె పేర్కొన్నారు. పెళ్లయిన అమ్మాయికి ఇంటి పనులు, భర్త కుటుంబానికి సంబంధించిన బాధ్యతలు ఎక్కువ అవుతాయని, చిన్నారికి గృహకూలి పనుల్లోకి నెట్టేస్తుందన్నారు.చిన్న వయసులో పెళ్లయిన అమ్మాయికి పెద్ద వయసు ఉన్న భర్త ఉండటం వల్ల శక్తి, అధికారం, అసమానత ఏర్పడుతుందని, దీనివల్ల గృహహింసకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉందని చెప్పారు.చిన్న వయసులో గర్భం ధరించినప్పుడు అమ్మాయి శరీరం ఇంకా పూర్తిగా అభివృద్ధి చెందకపోవడం వల్ల తల్లి ప్రాణం, శిశువు ప్రాణం రెండు ప్రమాదంలో పడతాయని గుర్తు చేశారు. బాల్యవివాహాలు ప్రపంచవ్యాప్తంగా పిల్లల జీవితాలకు పెద్ద ముప్పుగా మారిందని, ఇప్పటికే మిలియన్ల పిల్లలు బలవంతంగా నెట్టబడుతున్నారని చెప్పారు. అందుకే మతాలు, సమాజం, ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేసి బాల్యవివాహాలను అరికట్టాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏ టు జె ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎడ్విన్ థామస్, సోషల్ మొబిలైజర్స్ కన్నన్ కుమార్, రాజశేఖర్, ముబీన్, దివ్య తదితరులు పాల్గొన్నారు

## బులియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం






- ఐకమత్యంతో సమస్యలు పరిష్కరించుకోవాలి
- రాజకీయాలకు అతీతంగా నడవాలి
- ఇతర అసోసియేషన్లకు ఆదర్శంగా నిలవాలి: మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 12 (నినాదం) :** సూర్యాపేట జిల్లా బులియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంతటి విజయ్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా అంతటి విజయ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి గా మన్నెం సింహాద్రి యాదవ్, కోశాధికారిగా బుర్ర మధుసూదన్, గౌరవ అధ్యక్షుడిగా గుణగంటి రాములు, అంతటి రాములు, ముఖ్య సలహాదారులుగా అంతటి కృష్ణ, భువనగిరి పవన్ కుమార్, ఉపాధ్యక్షులుగా గుండా ఉపేందర్, బొల్లోజు బ్రహ్మచారి, నరేంద్రుని, లింగమూర్తి, గుణగంటి సతీష్ ,అంతటి జానీ, చికూరి సందీప్, తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు.

**ఐకమత్యంతో సమస్యలను పరిష్కరించుకోవాలి: శాసనసభ్యుడు జగదీశ్ రెడ్డి గుంట కండ్ల**

బులియన్ అసోసియేషన్ కార్యవర్గం ఐకమత్యంతో సమస్యలను పరిష్కరించుకోవాలని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యుడు గుంట కండ్ల జగదీశ్ రెడ్డి సూచించారు. రాజకీయాలకు అతీతంగా అసోసియేషన్ ఉండాలని ఇతర అసోసియేషన్లకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో కార్పొరేట్ శక్తుల ప్రవేశం తో చిన్న వ్యాపారాలు దెబ్బతింటున్నాయని స్థానికంగా చిన్నచిన్న దుకాణాలు నడుపుతున్న వ్యాపారస్తులు ఆర్థికంగా నష్టపోతున్నారని ప్రజలు చిన్న దుకాణాలను ఆదరించాలని తాను మంత్రిగా పనిచేసినప్పుడు అసోసియేషన్ ఎన్నికలలో ఏనాడు జోక్యం చేసుకోలేదని అన్నారు. కార్పొరేట్ శక్తుల మూలంగా కుల వృత్తులు దెబ్బతింటున్నాయని కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా జరిపే నిరసనలకు మద్దతిస్తానని పేర్కొన్నారు. అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

**సమన్వయంతో సమస్యలను పరిష్కరిస్తా: అంతటి విజయ్**

బులియన్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడిగా సభ్యులతో సమన్వయం చేస్తూ అసోసియేషన్ సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. సమస్య ఎటువంటిదైనా తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి కి ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## 17న ఖమ్మానికి సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబి

### -తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభకు హాజరు

### -సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం, సెప్టెంబర్ 12(నినాదం ):**
ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో 17వ తేదీన నిర్వహించే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభకు సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ హాజరవుతున్నట్లు ఆ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరిస్తోందన్నారు. ముస్లిం- హిందూ పోరాటంగా చిత్రీకరిస్తోందని చెప్పారు. స్థానిక సుందరయ్య భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేశ్, వై.విక్రమ్‌తో కలిసి నున్నా మాట్లాడారు. ఈ సభకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బేబితో పాటు కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, ఇతర నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. సభకు అన్ని గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలు, రెడ్‌షర్ట్ వాలంటీర్లు హాజరవుతారన్నారు. చిట్యాల ఐలమ్మ వర్ధంతి రోజున ప్రారంభమైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు నైజాం ప్రభుత్వం కూలిపోయి భారతదేశంలో విలీనమైన 17వ తేదీతో ముగుస్తాయన్నారు. ఆ రోజున నిర్వహించే ముగింపు సభకు ఎంఏ బేబీ హాజరవుతున్నట్లు తెలిపారు.

**సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగి సుమారు 77 సంవత్సరాలైందన్నారు. ఎప్పుడూ లేని విధంగా బీజేపీ దీనిపై సభలు నిర్వహిస్తుందని తెలిపారు. బీజేపీ ఈ పోరాట చరిత్రను వక్రీకరిస్తోందని, హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తూ 'రజాకర్ల ఫైల్స్' వంటి చిత్రాలను రూపొందించి తప్పుడు సంకేతాలు ఇస్తోందన్నారు. దీనిని సీపీఐ(ఎం), వామపక్షాలు ఖండిస్తున్నాయన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జమీందారి, జాగీర్దారి, దేశ్‌ముఖ్‌ల దుర్మార్గాలకు వ్యతిరేకంగా దున్నేవాడికే భూమి, వెట్టిచాకిరీ రద్దు చేయాలని, పన్నులు వేసి ప్రజలను పీడిరచే విధానం పోయి ప్రజాస్వామ్యం కావాలని కోరుతూ కమ్యూనిస్టుల నాయకత్వంలో 'ఆంధ్రమహాసభ' ఆవిర్భవించిందన్నారు. చాకలి ఐలమ్మ పోరాటం..దొడ్డి కొమరయ్య అమరత్వం తర్వాత సాయుధ పోరాట రూపం తీసుకుందని, దీనికి పుచ్చలపల్లి సుందరయ్య నాయకత్వం వహించారని వివరించారు. తెలంగాణ ప్రాంతంలో రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ముగ్దుం మొహినొద్దీన్, భీమిరెడ్డి నర్సింహారెడ్డి, ఓంకార్, అరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం, ఖమ్మం జిల్లాలో చిర్రావూరి లక్ష్మీనర్సయ్య, మంచికంటి రాంకిషన్‌రావు, బోడేపూడి వెంకటేశ్వరరావు, వట్టికొండ నాగేశ్వరరావు అనేక మంది యోధులు ఈ పోరాటంలో పాల్గన్నారని తెలిపారు. ఫలితంగా పది లక్షల ఎకరాల భూములు పేదలకు పంచారని, నాలుగువేల గ్రామాల్లో వెట్టిచాకిరీ రద్దయిందని తెలిపారు. జమీందారు, జాగీర్దార్లు, దేశ్‌ముఖ్‌లను తరిమి ప్రజాపాలన వచ్చిందన్నారు. ఈ పోరాట ఫలితంగానే భారతదేశంలో తెలంగాణ ప్రాంతం విలీనమైందని తెలిపారు. కొందరు దీనిని వక్రీకరించి పటేల్ సైన్యాలు రావటంతోనే నైజాం ప్రభువును లంగదీసుకున్నట్టుగా చిత్రీకరిస్తున్నారని తెలిపారు. దీనికి ఏడాదిముందు నెహ్రూ ప్రభుత్వం నిజాం ప్రభువుతో పరస్పర సహకార ఒప్పందం చేసుకుందన్నారు. ఇది జరిగిన ఆరునెలల తర్వాత కమ్యూనిస్టుల నాయకత్వంలో పోరాట ఫలితంగా నైజాం పాలన అంతిమ దశకు చేరుకుందన్నారు. ఈక్రమంలో 1948 సెప్టెంబర్ 13న పటేల్ సైన్యాలు వస్తే 17న నైజాం రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేసినట్లుగా ప్రకటన చేశారన్నారు. నైజాం ప్రభువును రాజప్రముఖ్ (గవర్నర్) గా ప్రకటించి, రజాకార్లు చేసిన అనేక అకృత్యాలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రజలు సాధించుకున్న పోరాటానికి చట్టబద్ధత కావాలని 1951 వరకు పోరాటం కొసాగిందన్నారు. ఈ పోరాటంలో 4వేల మంది కమ్యూనిస్టులు, ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్నారు. 50వేల మంది ప్రజలు చిత్రహింసలకు గురయ్యారన్నారు. లక్షల మంది జైళ్ల పాలయ్యారని, అనేక హత్యలు, అత్యాచారాలు, సామూహిక హత్యాకాండలు జరిగాయని వివరించారు. ఈ పోరాటంలో ఏ ఒక్కచోట బీజేపీ ప్రమేయం లేదన్నారు.

**హిందూ ముస్లిం కాదు.. వర్గపోరాటం**

ఫ్యూడలిజం, రాచరిక వ్యవస్థ, భూస్వామ్య దోపిడీపై తిరుగుబాటు చేసిన వర్గపోరాటం ఇదన్నారు. ఈ పోరాటంలో హిందువులే కాదు ముస్లింలు సైతం పాల్గన్నారని ముగ్దుంమొహినొద్దీన్, షోయబుల్లాఖాన్, బందగీ వంటి అనేక మంది ముస్లింలు ఈ పోరాటంలో అసువులు బాసారని తెలిపారు. అటువంటి చారిత్రక పోరాటానికి బీజేపీ మతం రంగు పులమడం అత్యంత దుర్మార్గమన్నారు. నిజాం పాలనలోనూ హిందూముస్లింలు కలిసిమెలిసి ఉన్నారని తెలిపారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 13 సెప్టెంబర్ 2025


## జర్నలిస్ట్ సాంబశివరావు పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలి: టియూడబ్ల్యుజే



ఖమ్మం జిల్లా కొనిజర్లలో యూరియా కోసం రైతులు పడుతున్న బాధను టి.వి ద్వారా ఈ సమాజానికి తెలియజేసే ప్రయత్నం చేసిన టి-న్యూస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి సాంబశివరావు పై పోలీసులు అక్రమ కేసు నమోదు చేయడాన్ని TUWJ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. రైతుల సమస్యను తెలియచేసే ప్రయత్నం చేయడమే జర్నలిస్ట్ సాంబశివరావు చేసిన నేరమా అని ప్రశ్నించింది. రిపోర్టర్ గా తన బాధ్యతను తాను నిర్వహిస్తుంటే పోలీసులే అతన్ని అడ్డుకొని, పైగా అయనపైనే కేసులు పెట్టడం శోచనీయం. కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడం పెరిగిపోతున్నాయి. జర్నలి స్టులపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయడం మీడియా స్వేచ్ఛను హరించడమేనని, ఇలాంటి అక్రమ కేసులను ప్రజాస్వామికవాదులు సైతం ముక్త కంఠంతో ఖండించాలని టియూడబ్ల్యుజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, టెంజు రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్ లు కోరారు. పోలీసులు టి- న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి సాంబశివ రావు పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు..

## సేవ పక్షం కార్యక్రమాలు విజయవంతం చేయాలి

**-మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు**



**కరీంనగర్, సెప్టెంబర్ 12(నినాదం):**
నగరం లోని ఈస్ట్ జోన్ ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి ప్రారంభమయ్యే సేవ పక్షం కార్యక్రమాల గురించి ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఈ సమావేశంలో దిశా నిర్దేశం చేస్తూ, 15 రోజులపాటు సెప్టెంబర్ 17 ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం నుంచి మొదలుకొని అక్టోబర్ 2 మహాత్మా గాంధీ వర్ధంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వరకు, జరగబోయే కార్యక్రమాలన్నీ విజయమంతం చేయాలని ఆ నాయకులను దిశా నిర్దేశం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జన ప్రెసిడెంట్ అవుదుర్తి శ్రీనివాస్, మాసం గణేష్ , శశికాంత్ , రాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## తీవ్ర ఉద్రిక్తంగా మారిన ఏబీవీపీ ఆందోళన

**-పోలీసులు, కార్యకర్తలకు మధ్య తోపులాట**

**-రణరంగగా మారిన కలెక్టరేట్ ప్రాంతం**



**కరీంనగర్, సెప్టెంబర్ 12(నినాదం):**
ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఫీజు రియంబ ర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలనీ కరీంనగర్ కలెక్టరేట్ ముందు ఇవాళ నిరసన వ్యక్తం చేశారు. కలెక్టరేట్ ముట్టడి చేసే క్రమంలో ఏబీవీపీ నాయకులు, పోలీ సులకు మధ్య తోపులాట జరిగింది.ఆందోళన ఉద్రిక్తంగా మారిందిపోలీసులు విద్యార్థులు, ఏబివిపి నాయకుల పై అతిఉచ్చహం. ప్రవర్తించి లాఠీ ఛార్జి చెసి నాన బిబచ్చహం చేశారు.అనంతరం ఏబివిపి నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను సన్మానించిన నార్త్ సిటీ హై స్కూల్ యాజమాన్యం

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 12 (నినాదం)** : ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల సందర్భముగా సూరారం గ్రా మము, సూరారం కాలనీ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచే స్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయు లను ప్రోత్సహించే కార్యక్రమం లో భాగంగా సూరారం నార్త్ సిటీ హై స్కూల్ కరస్పాండెంట్ కోలా వెంకటేష్ ముదిరాజ్ శాలువాలతో సత్కరించి మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు.




## మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గఫార్

**మునుగోడు సెప్టెంబర్ 12 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గం, నాంపల్లి మండలం. నేరళ్లపల్లి గ్రామానికి చెందిన, కుమ్మరి సత్తయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. అట్టి విషయం తెలుసుకున్న మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు. సయ్యద్ గఫార్ వారి నివాసానికి చేరుకొని, సత్తయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారికి ఈ ఆర్థిక సాయంగా10,000/- వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. గ్రామంలో ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా! ఏ సమయం లో కానీ తలుపు తట్టుతే చాలు నేనున్నాను అంటూ, మనముందుండి సమస్యను పరిష్కరించే వ్యక్తి నాయకుడు మా గఫార్ అని గ్రామ ప్రజలు తెలిపారు. అటు వృత్తిపరంగానూ, రాజకీయ పరంగా ప్రజలకు ఏ సమస్య వచ్చిన చిటికలలో తీర్చే దమ్మున్న ప్రజా సేవకుడు నాయకుడు మా గ్రామ బిడ్డ గఫార్ అని గర్వంగా చెప్పుకుంటున్నామని, తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చనబోయిన రమేష్, షేక్ హస్సేన్, మాద రమేష్ పాల్గొన్నారు.

## వైరా కొత్త కోరమాండల్ మన గ్రోమోర్‌కు రైతుల నుంచి విశేష స్పందన

**వైరా సెప్టెంబర్ 12 (నినాదం)** మెయిన్ రోడ్ వైరా లో గ్రామీణ వ్యవసాయ అభివృద్ధికి ఒక కీలకమైన అడుగుగా, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వైరా లో కొత్త మన గ్రోమోర్ సెంటర్ వ్యవసాయ స్టోర్‌ను మంగళవారం ఉదయం ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని కోరమాండల్ మన గ్రోమోర్ జోనల్ మార్కెటింగ్ మేనేజర్ రాజేష్ మరియు ప్రగతి శీల రైతులచే ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి 150 మంది స్థానిక ప్రగతిశీల రైతులు హాజరై పెద్ద ఎత్తున స్పందించారు.ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్న రైతులు కంపెనీ అందిస్తున్న నూతన సేవలు మరియు నాణ్యమైన వ్యవసాయ ఇన్పుట్లను ఆసక్తిగా పరిశీలించారు. స్టోర్ ప్రారంభం అనంతరం రైతులకు నిపుణులు చే సలహాలు , అన్ని కంపెనీల క్రిమి సంహారక మందులు డ్రోన్ స్ప్రే వంటి ఆధునిక వ్యవసాయ సేవల వివరాలు తెలియజేయబడ్డాయి.

**రైతుల అభివృద్ధే మా లక్ష్యం: కోరమాండల్ ప్రతినిదులు**



ఈ సందర్భంగా మాట్లాడిన కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్రతినిదులు సంతోష్ ఏరియా మేనేజర్, ఎండి రెహమాన్ న్యూ స్టోర్ ఆపరేషన్స్ వరంగల్ జోన్ మాట్లాడుతూ:వైరా కొత్త కోరమాండల్ మన గ్రోమోర్ సెంటర్ ప్రారంభించడం ద్వారా ఈ ప్రాంత రైతులకు మరింత చేరువగా ఉన్నాం. ప్రత్తి,మిరప,వరి మరియు ఇతర పంటల సాగులో నాణ్యతను పెంచే ఆధునిక ఉత్పత్తులు, సేవలు అందించడం ద్వారా వారి ఆదాయాన్ని మెరుగుపర్చాలనే లక్ష్యంతో మేము ముందుకెళ్తున్నాము అని అన్నారు.

**స్టోర్ ద్వారా లభించే ప్రధాన సేవలు:**
నిపుణుల చే సలహాలు మరియు సూచనలు.నాణ్యమైన డి ఎ పి, కాంప్లెక్స్ ఎరువులు అన్ని కంపెనీల క్రిమి సంహారక మందులు మేట నానో ఎరువుల డ్రోన్ స్ప్రే సాంకేతికత ద్వారా సమర్థవంతమైన పంట రక్షణ.రైతుల నుంచి సానుకూల స్పందన.ఈ కొత్త స్టోర్ తమ సాగుకు ఎంతో ఉపయోగపడుతుందని పలువురు రైతులు అభిప్రాయపడ్డారు.ప్రతి సీజన్ లో మాకు నిపుణుల సలహాలు అవసరం. ఇలాంటి కేంద్రం ఉంటే మాకు ఎంతో మేలు జరుగుతుంది,అని ఒక రైతు పేర్కొన్నారు.స్థానిక వ్యవసాయ రంగానికి ఊతం,ఈ స్థిరమైన వృద్ధి దిశగా కోరమాండల్ పడుతున్న ప్రతి అడుగు, స్థానిక వ్యవసాయ రంగాన్ని మరింత బలపరచాలనే లక్ష్యంతో జరుగుతోందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో ఇలాంటి సదుపాయాలను అందుబాటులోకి తేనున్నట్టు వెల్లడించారు.ఈ కార్యక్రమం లో మన గ్రోమోర్ ప్రతినినిదులు ఏవి రాజేష్ ,ఎండి రెహమాన్, వి సంతోష్ , డి సురేశ్,మరియు అభిరాజ్, మన గ్రోమోర్ సెంటర్ సిబ్బంది మరియు ఖమ్మం పరిసర ప్రాంతాల రైతులు పాల్గొనడం జరిగినది.

## మృతుడి కుటుంబానికి ఆలయ ఫౌండేషన్ ఆర్థిక చేయూత

**జమ్మికుంట, సెప్టెంబర్ 12 (నినాదం) :** వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు బూర శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. శ్రీనివాస్ మృతి విషయాన్ని ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు వ్యవస్థాపకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ దృష్టికి తీసుకువెళ్లగా మానవత దృక్పథంతో ఆ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి వారికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గుణసాగర్ మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్నవారికి నేను ఉన్నాను అంటూ ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరికిపండ్ల నరహరి తన సేవలను అందిస్తున్నారని



నిస్వార్థంగా సేవ చేయడమే ఆయన లక్ష్యమని గుణ సాగర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూర పోశెట్టి శ్రీనివాస్ నామిని విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఔట్సోర్సింగ్ కార్మికుల సమ్మె

**గుండాల, సెప్టెంబర్ 12 (నినాదం):** గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు పది నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని, క్యాటరింగ్ విధానాన్ని రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ జీవో నెం.60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జిల్లా ఔట్సోర్సింగ్ కార్మికులు ఇచ్చిన పిలుపులో భాగంగా గుండాల ప్రభుత్వ గర్ల్స్, బాయ్స్ హాస్టల్ వర్కర్స్, పీఎంహెచ్ హాస్టల్ వర్కర్స్ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మెను చేపట్టారు.



ఈ సమ్మెలో ఔట్సోర్సింగ్ కార్మికులు మాట్లాడుతూ.. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని పోస్టుమెట్రిక్ హాస్టల్ లో పనిచేస్తున్న తమకు పది నెలలుగా వేతనాలు రావడం లేదని, 2022 అక్టోబర్ వరకు రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ జీవో ప్రకారం వేతనాలు నెలకు రూ. 12,600 చెల్లించారని, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం నుండి జీవో నెం.527(2017 లో వచ్చిన జీవో) ను పంపించి పీఎంహెచ్ హాస్టల్స్ లో క్యాటరింగ్ విధానం అమలు చేయాలని నిర్ణయించినట్లు అధికారులు పేర్కొన్నారని, 527 జీవో ప్రకారం క్యాటరింగ్ విధానం అమలు చేసిన ఫలితంగా వేతనాలు 12 వేల నుండి 9 వేలకు తగ్గించారని తమ ఆవేదనను వ్యక్తపరిచారు. గతంలో పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేశారని, ప్రస్తుతం వీటిని అమలు చేయడం లేదని, వేతనాలను పెంచాల్సింది పోయి తగ్గించడం, ఉన్న సౌకర్యాలను తొలగించడం అన్యాయమని వారు వాపోయారు. జీవో నెం.527 ను రద్దు చేసి, పాత పద్ధతిలోని రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో తోలెం లక్ష్మి, బొమ్మెర్ల లక్ష్మి, జి వెంకట నరసమ్మ, పార్వతి, కే పార్వతి, బాలయ్య, సమ్మయ్య, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవ కరపత్ర ఆవిష్కరణ

**మహేశ్వరం, సెప్టెంబర్ 12 (నినాదం న్యూస్):**
లాల్ దర్వాజా గౌలిపురలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవ కరపత్ర ఆవిష్కరణ శుక్రవారం భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమం లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో నిర్వహించగా, హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సరాబు లక్ష్మణ్ గుప్తా కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు శ్రీరామ్ కోటయ్య గుప్త, మాజీ అధ్యక్షులు ఇరుకుల్ల నరసింహులు గుప్తా, ఐ.పి.పి శ్రీధర మల్లికార్జున గుప్తా, ప్రధాన కార్యదర్శి గుబ్బ శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి పడకంటి వెంకటేశం, అడ్మిన్ ఉపాధ్యక్షులు ఇరుకుల బిక్షపతి, అదనపు ఖజాంచి దొంతుల శ్రీనివాస్ గుప్త, ఆర్గానిక్ సెక్రటరీ ముక్క శేఖర్ గుప్తా, పి.ఆర్.ఓ సరాబు ఉదయభాస్కర్ తదితరులు



పాల్గొన్నారు.ఉత్సవాల్లో భక్తులు ఉత్సాహంగా పాల్గొని, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీర్వాదం పొందాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

## జగద్గిరినగర్ ఉన్నత పాఠశాలకు దక్కిన అరుదైన గౌరవం

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 12 (నినాదం):**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం,జగద్గిరిగుట్ట డివిజన్,జగద్గిరినగర్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు తెలుగు ఉపాధ్యాయినీలు కుత్బుల్లాపూర్ మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సౌజన్యంతో మండల స్థాయిలో ఇవ్వబడుతున్న ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు బహదూర్పల్లి మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.ఈ మేరకు జగద్గిరినగర్ ఉన్నత పాఠశాల లో (స్కూల్ అసిస్టెంట్ ) తెలుగు ఉపాధ్యాయినులు 20 సంవత్సరాల సుదీర్ఘ అనుభవంతో ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దినందుకు వారి విశేష సేవలను గుర్తించి అవార్డులకు ఎంపిక చేశారు.విద్యార్థుల అభిమానాన్ని చురగొన్న ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినిలు యం.సి.జ్యోతి,నీలకంఠం శైలజ రాణి,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుని పి.శ్రీదేవి లను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ చేతుల మీదుగా అవార్డుతో సత్కరిస్తూ శాలువాతో సన్మానించారు.ఈ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయినిలు మాట్లాడుతూ పాఠశాలనే దేవాలయంగా భావిస్తూ తమ విద్యార్థులకు



నాణ్యమైన విద్యనందిస్తూ వారి ఉజ్వల భవితకు పునాదులు వేస్తున్నందుకు తమకు దక్కిన అరుదైన గౌరవమని సంతోషం వ్యక్తం చేశారు.ఇది జీవితంలో మరిచిపోలేని గొప్ప అనుభూతి అని వివరించారు.ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘాలు నాయకులు మూడు మండలాలు విద్యాధికారులు,కుత్బుల్లాపూర్ మండలం విద్యాధికారిణి జెమినీ కుమారి తోపాటు జగద్గిరినగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్ రెడ్డి,ఉపాధ్యాయులు సుధాకర్,సుభాష్,త్రివేణి,శ్రీదేవి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్టీసీ వారి యాత్ర దానం ప్రోత్సహించండి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 12 (నినాదం):**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీ యాజమాన్యం వినూతనంగా ప్రవేశపెట్టిన యాత్రా దానం కార్యక్రమాన్ని దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రోత్సహించాలని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులు కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో ఉండి చదువుకునే విద్యార్థులకు, ఆయా సంస్థలు, కంపెనీలలో పని చేసే చిరు ఉద్యోగులు విజ్ఞాన, విహార యాత్రలు, పుణ్యక్షేత్రాల దర్శనానికి వెళ్లే ఆర్థిక స్తోమత లేని వారికి తెలంగాణ ఆర్టీసీ సంస్థ వినూతనంగా ప్రవేశపెట్టిన యాత్ర దానం కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు దాతలు ముందుకు వచ్చి ప్రోత్సహించాలని జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ దాతలకు సూచించారు. జన్మదిన, వివాహ దినోత్సవ వేడుకల సందర్భంగా దాతలు తెలంగాణ ఆర్టీసీ సంస్థ ప్రవేశపెట్టిన యాత్ర దానం కార్యక్రమాన్ని ప్రోత్సహించుటకు



ఉదారంగా ముందుకు వస్తే ఆర్టీసీ ప్రవేశపెట్టిన కార్యక్రమం విజయవంతం అవడంతో పాటు నిరుపేద విద్యార్థులు, అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, వారు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పుణ్యక్షేత్రాలను, విజ్ఞాన విహారయాత్రలను దర్శించుకుని దాతలు అందించిన సేవలను జీవితాంతం గుర్తు చేసుకుంటారని ఆయన తెలిపారు. తెలంగాణ ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాత్ర దానం సఫలీకృతం చేయడానికి స్థానిక దాతలు, ఎన్నారైలు కార్పొరేట్ సంస్థలు, వివిధ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి యాత్రా దానం విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని కోరారు. యాత్ర దానం కోసం దాతలు ఇచ్చే విరాళాల ఆధారంగా ఏసీ బస్సులు, సూపర్ డీలక్స్ బస్సులు, మెట్రో ఎక్స్ప్రెస్, ఎక్స్ప్రెస్ బస్సులను ఆయా దాతల పేరున యాత్రా దానానికి బస్సులను పంపిస్తామని ఆయన పేర్కొన్నారు. వివరాల కోసం హెడ్ ఆఫీస్ (బస్సు భవన్) 040 69 44 0000,లేదా 040 2345 0033 ఫోన్ నెంబర్లను సంప్రందించాలన్నారు.

## నానమ్మకు తల కొరివి పెట్టిన మనవరాలు

**-చివరి చూపుకు నోచుకోని కన్న కొడుకు**



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 12 (నినాదం):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని బొల్లోనిపల్లి గ్రామంలో నానమ్మకి మనమరాలు తలకొరివి పెట్టిన హృదయపు ఘటన స్థానికులను కలచివేసింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు వడ్లకొండ కొమురమ్మ 70 గురువారం రాత్రి మరణించింది. మృతి చెందిన కొమురమ్మ భర్త ఉప్పలయ్య గతంలోనే కాలం చేశారు. మరణించిన కొమరమ్మకు కొడుకు ఐలయ్య కూతురు వనమ్మ ఉన్నారు. తల్లిని చివరి దశలో చూసుకోక పోగా, అతని భార్య ఇద్దరు కూతుర్లను కూడా పట్టించుకోకుండా తను ఒంటరిగా మేస్త్రి పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. తల్లి మరణించిన విషయం కూడా అతనికి చేరవేసేందుకు బంధువులు తెలిసినవారు గ్రామస్తులు తీవ్ర ప్రయత్నం చేసిన అతడు ఎక్కడున్నాడో తెలియక మరణ వార్త అతనికి చేరలేదు. బంధువులు గ్రామస్తులందరూ చేసేదేమీ లేక కొడుకు కూతురు అయిన రమ్యతో అంత్యక్రియలు నిర్వహించారు.

## డిగ్రీ ప్రవేశాల కోసం చివరి విడత స్పాట్ అడ్మిషన్స్




**సిద్దిపేట ప్రతినిధి (నినాదం ):**
విద్యా సంవత్సరం (2025- 26)కి డిగ్రీలో అడ్మిషన్ పొందేందుకు రూపొందించిన దోస్త్ (డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ) చివరి అవకాశంగా స్పాట్ అడ్మిషన్ షెడ్యూల్ ను ఉన్నత విద్యా మండలి సెప్టెంబర్ 11న విడుదల చేసినట్లు సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ , ప్రిన్సిపల్ డాక్టర్ జి.సునీత గారు, దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ కే. భాస్కర్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు డిగ్రీలో అడ్మిషన్ పొందని విద్యార్థులందరూ ఈ చివరి స్పాట్ అడ్మిషన్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దోస్త్ స్పాట్ అడ్మిషన్ షెడ్యూల్ ప్రకారం శుక్రవారం కళాశాల నోటీస్ బోర్డ్ లో వివిధ కోర్సుల్లో గల ఖాళీ సీట్ల వివరాలను ప్రచురిస్తామని, దోస్త్ వెబ్సైట్లో కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ తెలంగాణ లోకల్ విద్యార్థులకు సెప్టెంబర్ 15 16 తేదీల్లో జరుగుతుందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు స్పాట్ అడ్మిషన్ కొరకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో (ఒరిజినల్ ఎస్ఎస్సి ఇంటర్ మెమో, టీసీ, ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు స్టడీ సర్టిఫికెట్స్, అలాగే కుల, ఆదాయ, నివాస, బ్రిడ్జ్ కోర్స్ సర్టిఫికెట్ వర్తించు విద్యార్థులకు)సంబంధిత కళాశాలలో హాజరుకావాలని, ఇదివరకే అడ్మిషన్ పొందిన విద్యార్థులకు స్పాట్ అవకాశం ఉండదని అన్నారు. స్పాట్ అడ్మిషన్ లో పాల్గొనే విద్యార్థులు రూ.425/- రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలని తెలిపారు. స్పాట్ అడ్మిషన్ లో భర్తీ కానీ సీట్లకు మరోసారి సెప్టెంబర్ 18, 19న వన్ టైం స్పెషల్ స్పాట్ అడ్మిషన్ రౌండ్ ఉంటుందని ఇందులో లోకల్ నాన్ లోకల్ విద్యార్థులకు అవకాశం కల్పిస్తామన్నారు. స్పాట్ అడ్మిషన్ ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ అవకాశం వర్తించదని తెలిపారు.

## ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు భారతీయుల వలసలు

**జవహర్ నగర్ సెప్టెంబర్ 12 (నినాదం):** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రెండవసారి అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుండి ప్రపంచంలో వివిధ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా విదేశీ వలసలపై విదేశీయులపై కఠినమైన చట్టాల ద్వారా వలసలను నిరోధిస్తున్నారు. అసలు వలసలు అనగా ఏమి వలసలు ఎప్పుడు మొదలయ్యాయి అనేది ప్రస్తుత చర్చనీ అంశాలు. భారతదేశంలో వలసలకు సంబంధించి దాదాపు రెండువేల సంవత్సరాల చరిత్ర ఉన్నది. ఆధునిక భారతదేశ వలసలు సుమారుగా సామ్రాజ్యపతి కనిష్కుని రాజ్యంలో చోటు చేసుకున్నాయి.

నినాదం





# ప్రగతికి బాట...


ఆచార్య గోనా నాయక్ రచించిన నాలుగు గ్రంథాల ఆవిష్కరణ మహోత్సవంలో హైదరాబాద్ విశ్వవిద్యాలయ కులపతి ఆచార్య బి.జె.రావు

# పుస్తక రచన



## హైదరాబాద్ విశ్వవిద్యాలయ కులపతి ఆచార్య బి.జె.రావు

హైదరాబాద్, (నినాదం): పుస్తక రచన దేశ జాగృతికి ఉపకరిస్తుందని, ప్రగతికి బాట చూపుతుందనీ, రచనా నైపుణ్యం జాతికి తరగని సంపదనందిస్తుందని హైదరాబాద్ విశ్వవిద్యాలయ కులపతి ఆచార్య బి.జె.రావు అన్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయంలోని తెలుగు శాఖ ఆచార్య గోనానాయక్ రచించిన నాలుగు గ్రంథాలు "భారతీయ గిరిజన వీరులు", "సుగాలి సంస్కృతి - భాషా సాహిత్యాలు", "బతుకు-దీర్ఘ కవిత", "మా నాయన సెప్పిన కతలు" ఆవిష్కరణ మహోత్సవం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆచార్య బి.జె.రావు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు మాట్లాడుతూ ఆ ఆ గ్రంథాలలో నడిచి వచ్చిన సంక్లిష్టమైన జీవన సమరం కనిపిస్తుందని అన్నారు. అట్టడుగు సామాజిక స్థితిలో ఉన్న సుగాలి జాతి సంస్కృతి మీద, భాషా సాహిత్యల మీద మొట్టమొదట పరిశోధన చేసిన ఆచార్యుడని ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి పుస్తక ఆవిష్కర్తలుగా, విశిష్ట అతిథులుగా సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య వై. ఎల్. శ్రీనివాస్, తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు, శాతవాహన విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య సంకశాల మల్లేశ్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ దేవేశ్ నిగమ్, తదితరులు మాట్లాడుతూ ఆయా పుస్తకాలు రాయడంలో గోనానాయక్ చూపిన పరిశోధన ప్రతిభను సాహిత్యాలలోని విశేషాలుకొనియాడారు. ప్రత్యేక అతిథులుగా పాల్గొన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు, ఆచార్య సాగి కమలాకర శర్మ, ఆచార్య బి. లక్ష్మయ్య పూర్వ స్టూడెంట్ డీన్ ఉస్మానియా విశ్వవిద్యాలయం, తెలంగాణ సారస్వత పరిషత్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. సిల్మా నాయక్, ఆత్మీయ అతిథులుగా హెచ్‌సియు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య పమ్మి పవన్ కుమార్, ఆచార్య వారిజారాణి ప్రసంగించారు. ఆచార్య త్రివేణి వంగరి, ఆచార్య భూక్య తిరుపతి, డాక్టర్ బి.భుజంగరెడ్డి, డాక్టర్ డి.విజయ కుమారి పుస్తకాల పరిచయం చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ పి. విజయ్ కుమార్ ఆహ్వానం పలకగా డాక్టర్ బాశెట్టి లత వందన సమర్పణ చేశారు. డాక్టర్ భట్టు విజయకుమార్, డాక్టర్ కాశీరాం, డాక్టర్ బి. మదనమోహన్ రెడ్డి, డాక్టర్ జి వాసుదేవ్ ఆత్మీయ స్పందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర విభాగాల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.














## విశిష్ట అతిథులు... పుస్తక ఆవిష్కర్తలు...

**ఆచార్య వై. ఎల్. శ్రీనివాస్ : "భారతీయ గిరిజన వీరులు"**
కులపతి, సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, ములుగు

**ఆచార్య వి. నిత్యానందరావు : సుగాలి సంస్కృతి-భాషా సాహిత్యాలు**
కులపతి, సురవరం ప్రతాపరెడ్డి తెలుగువిశ్వవిద్యాలయం, హైదరాబాద్

**ఆచార్య సంకశాల మల్లేశ్ : "బతుకు దీర్ఘ కవిత"**
పూర్వ కులపతి, శాతవాహన విశ్వవిద్యాలయం, కరీంనగర్

**డా.దేవేశ్ నిగమ్ : "మా నాయిన సెప్పిన కతలు"**
రిజిస్ట్రార్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం



















